విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఎలక్ట్రీషియన్లకు కాలనీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : నగరంలోని రామానాయుడు పేట లోని రెస్టారెంట్‌లో గురువారం నగర ఎలక్ట్రీషియన్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ను, స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ను, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ని, జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ ను మచిలీపట్నం ఎలక్ట్రీషిన్స్ కోసం ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న కాలనీ ఏర్పాటు చేసి అర్హులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు. నగర ఎలక్ట్రీషియన్ ల సంఘం లీగల్ ఎడ్వైజర్‌గా సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఎలక్ట్రికల్స్ అధినేత మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎలక్ట్రీషియన్ల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అర్హులైన నిరుపేద ఎలక్ట్రీషియన్లకు ఇళ్ళ స్థలాలు కేటాయించి కాలనీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ని కోరారు. ప్రభుత్వ రంగ ఎలక్ట్రీషియన్లకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులు ఉచితంగా ఏర్పాటు చేయాలని కోరారు.

సంఘ న్యాయ సలహాదారులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ అనుకూలంగా యువ ఎలక్ట్రీషియన్లు కంప్యూటర్‌తో అనుసంధానమైన ఎలక్ట్రికల్ వైరింగ్ నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా వినియోగదారుల నమ్మకాన్ని పెంచుకుంటూ వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల జాబితాలో ఎలక్ట్రీషియన్లను చేర్చి కార్మిక శాఖ ఇస్తున్న అన్ని సదుపాయాలు వర్తింపచేయాలని బాలాజీ కోరారు. త్వరలో ఎలక్ట్రీషియన్ల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని బాలాజీ అన్నారు. సీనియర్ ఎలక్ట్రీషియన్లు వెంకటేశ్వరరావు, మేకల వీర శివాజీ, మాదిరెడ్డి ఈశ్వర్, దుర్గాప్రసాద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపార్ అనుశక్తి కంపెనీ ఏరియా మేనేజర్ కిషోర్, పూర్వ సంఘ అధ్యక్షులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యనమద్ది పూర్ణయ్య నేత్రదానం

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని చింతలనర్వ గ్రామానికి చెందిన యనమద్ది పూర్ణయ్య(89) అనారోగ్యం కారణంగా మరణించారు. కుటుంబ సభ్యులను తిరువూరు లయన్స్ క్లబ్ ప్రతినిధి న్యాయవాది గోగిరెడ్డి క ృష్ణారెడ్డి నేత్ర దానం గురించి వివరించారు. కుటుంబ సభ్యుల అనుమతితో మృతుడి నేత్రాలను ఖమ్మం ఐ నిధి హాస్పిటల్ వైద్యులు వచ్చి కార్నియ స్వీకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమారుడు నాగమల్లేశ్వర రావు గతంలో సర్పంచ్‌గా పని చేసి ఉన్నారు.

రేపు రగ్బీ సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : రగ్బీ సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపికలు ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొప్పన హారిక ఌష?,ఎస్ చంద్రకళ తెలిపారు.పాల్గొనే వారు 2010,2011,2012 సంవత్సరంలో జన్మించిన వారే అర్హులని తెలిపారు.ఎంపికల వచ్చేవారు ఆధార్ కార్డు,జనన ధ ృవీకరణ పత్రాలతో 27 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రసాదంపాడు వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు 7893322468 నంబరుకు సంప్రదించాలని కోరారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కంచికచర్ల: గురువారం జరిగిన ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతున్న 150 మంది ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. కంచికచర్ల శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం (రోశయ్య గారి బట్టల దుకాణం) 59వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కంచికచర్లలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరంను మండల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నందిగామ ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో పోలీస్ స్టేషన్ పక్కన శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం వద్ద జరిగిన వైద్య శిబిరాన్ని రోశయ్య బట్టల దుకాణం నిర్వాహకులు మండల సుధాకర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి వైద్యులు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించారు. మండల సుధాకర్ ఆధ్వర్యంలో గత దశాబ్దకాలంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి రోగులకు ఎందరికో వైద్య సేవల అందిస్తుండటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: అంబరాన్ని అంటేలా క్రిస్మస్ సంబరాలు అద్భుతంగా వాడవాడవా క్రైస్తవ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రత్యేక పాటలతో, ప్రార్థనలతో, గురువారం తెల్లవారుజామున నుంచి జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని మహేశ్వరపురం గ్రామంలో సి.బి.సి.ఎన్.సి చర్చిలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ తిరివీది పీటర్ క్రీస్తు జన్మ దినోత్సవం సందేశం ఇచ్చారు.
అదేవిధంగా వెంట్రప్రగడ ఆర్.సి.యం చర్చిలో, పెదపారుపూడి రక్షణ సైన్యం చర్చిలో, దూళ్లవానిగూడెం సీఎస్ఐ చర్చిలో, యలమర్రు మార్నింగ్ స్టార్ మినిస్ట్రీస్ చర్చిలో ఆయా సంఘాల పాస్టర్లు తెల్లవారుజాము నుండి ప్రత్యేక పాటలతో, ప్రార్థనలతో, క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

వాజ్‌పేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుడివాడ : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జన్మదిన వేడుకలను స్థానిక బిజెపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామినేని వెంకటకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాజ్‌పేయి తన నిబద్ధతతో ప్రపంచ దేశాల ముందు దేశం గర్వించదగ్గ పాలన అందించారనీ, వాజ్‌పేయి ఆదర్శపాలన మోడి ద్వారానే సాధ్యపడుతుందన్నారు. వాజ్‌పేయి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా అధికారపక్షం చేసిన పలు మంచి పనులను ఆయన పొగిడేవారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె), యర్రబోతు అర్జున్, జిల్లా నాయకులు సూరే గాంధీ, శనంకాయల లీలాకుమారి, శంకరావు, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన బహిరంగ సభకు తరలివెళ్లిన ప్రజలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్.ప్రభుత్వం పర్యవేక్షణలో నిర్వహిస్తున్న వాజ్‌పాయ్ జయంతి వేడుకలలో పాల్గొనటానికి మొవ్వ మండలం నుంచి మూడు బస్సులలో ప్రజలు తరలి వెళ్లి పాల్గొన్నారు. మొవ్వపరిషత్ అభివృద్ధి అధికారిణి డి.సుహాసిని సూచనలతో గురువారం అమరావతిలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం బహిరంగ సభకు కేటాయించిన బస్సుల్లో జనాలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీడీవోలు త్రినాధ్ (మండల పరిషత్), ఎస్ శ్రీలక్ష్మి (సచివాలయాలు) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాజ, పెదముత్తేవి, కూచిపూడిల నుంచి ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కేక్ కట్ చేసిన సినీ నటుడు రాజ్ కమార్

విశాలాంధ్ర-విజయవాడ: ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బిబిఏ అధ్యక్షుడు ఏకే భాషా అధ్యక్షతన గురువారం జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సినీ నటుడు రాజకుమార్ విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి బార్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోకుండా విజయవాడ రావడం జరిగిందని ప్రతిష్టాత్మకమైన బెజవాడ బార్ న్యాయవాదుల సమక్షంలో క్రిస్టమస్ పండగ జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బెజవాడ బార్ నుండి మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ, ప్రస్తుత సులసిటర్ జనరల్ కనకమేడుల రవీంద్ర, సినీ నటులు కూడా ఎంతోమంది గొప్పవారు ఉన్నారని అన్నారు. తన కుమారుడు వేల్పుల ఆదిత్య సుప్రీంకోర్టులో న్యాయవాదిగా చేస్తున్నారని సభ్యులందరూ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం తెలుగుదేశం రాష్ట్ర ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సినీ రంగంలో ప్రముఖ హీరోగా ఉంటూ కూడా తన కుమారుడని న్యాయవాద వృత్తిలోకి తీసుకొని వచ్చి తన కొడుకు ద్వారా చట్టాన్ని కాపాడే బాధ్యత స్వీకరించిన సినీ హీరో రాజ్ కుమార్ అభినందనలు తెలియజేశారు. బెజవాడ బార్ అధ్యక్షులు ఎకె.బాష మాట్లాడుతూ మానవాళి కష్టాలను తీర్చడం కోసం క్రీస్తు మానవ రూపంలో బాల యేసుగా జన్మించిన క్రిస్మస్ పండుగ రోజు సినీ నటుడు రాజ్ కుమార్ రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభువు ఆశీస్సుల వల్లనే ఇంత ఘనంగా క్రిస్మస్ జరుపుకున్నామని అన్నారు. క్రైస్తవ న్యాయవాదులందరూ ఏసుప్రభు ప్రబోధించినట్లు ప్రేమ కరుణ దయ మానవత్వంతో అందరినీ కలుపుకొని బెజవాడ బార్ కి వన్నె తెచ్చి జీసస్ మార్గంలో నడవాలని కోరారు. ఈ సందర్భంగా అనంతపురం న్యాయవాది, మాజీ ఉపాధ్యక్షుడు ఆది, నందిగామ బార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఆజాద్ , కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎస్ బాల, జనరల్ సెక్రెటరీ కె.వి.రంగారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ రాజ్యలక్ష్మి పెండెం ప్రముఖ న్యాయవాది షేక్ అనీఫ్, జాన్ విక్టర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉచితాలు మానేయాలి అన్న నాయకుడు వాజ్ పేయి : హజరత్తయ్య గుప్తా

విశాలాంధ్ర -విజయవాడ: ప్రజావసరాలకు అనుగుణంగా పరిపాలన చేసి ప్రజల మన్ననలు చూరగొన్న నాయకుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని ప్రముఖ న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. వాజపేయి జయంతి ని పురస్కరించుకుని గురువారం హనుమంతరాయ గ్రంథాలయం లో శ్రీ రంగ భువన విజయం సేవా సంఘం., ఆంధ్రప్రదేశ్ వారి నిర్వహణలో కవి సమ్మేళనం మరియు కవితల పోటీలు నిర్వహించారు . సభకు అధ్యక్షత వహించిన గుప్తా మాట్లాడుతూ ఉచితాలు ఆశ పెట్టడం మానేస్తే గాని రాజకీయాలు బాగుపడవని, జీవించే మార్గాలు చూపించి పరిపాలన సాగించాలని, నాయకుడికి ప్రేమానురాగాలు కలిగి వుండటమే కాకుండా ధీరోదాత్తు లుగా వున్నప్పుడే పరిపాలనా సౌలభ్యం సమకూరుతుందని తెలియజేసిన నాయకుడని అన్నారు. ముఖ్యంగా దేశభక్తి కలిగి వున్నప్పుడే సుపరిపాలన సాధ్యమని చేసి చూపిన మహనీయుడని తెలిపారు .ప్రతి నాయకుడు వాజపేయ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రజాభీష్టం గా సాగాలని పిలుపునిచ్చారు.

నలుగురు సీఐల బదిలీ

వన్‌టౌన్ పీఎస్‌కు గుణరామ్, మాచవరానికి డీవీ రమణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో నలుగరు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు ఉత్తర్వులు జారీ చేశారు. వన్‌టౌన్ పీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గురు ప్రకాష్‌ను టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గుణరామ్‌కు వన్‌టౌన్ పీఎస్‌లో పోస్టింగ్ ఇచ్చారు. మాచరంలో పని చేస్తున్న ప్రకాష్ పై బదిలీ వేటు పడింది. ఆయనను సీటీ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. పోలీస్ కమిషనరేట్‌లోని సీటీ స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న డీవీ.రమణను మాచవరం పీఎస్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మానవాళికి క్రీస్తు జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర -కంచికచర్ల : ప్రపంచ మానవాళికి యేసుక్రీస్తు జీవితం ఆదర్శమని, యేసుక్రీస్తు బోధనల సారాంశాన్ని జనులంతా గ్రహించాలని కంచికచర్ల ఆర్.సి.ఎం చర్చి ఫాదర్ పేరం దత్తు తెలిపారు. క్రిస్మస్ పండగ సంబరాలతో చర్చిల ప్రాంగణాలు కొత్త వెలుగులు సంతరించుకున్నాయి. మండలంలోని ప్రధాన చర్చిలన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలు, నక్షత్రాల అలంకరణలతో కడు రమ్యంగా ముస్తాబయ్యాయి. యేసు జననాన్ని స్మరిస్తూ నిర్వహిస్తున్న క్రిస్మస్ పండుగ వేడుకలలో భాగంగా ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు, దైవజనులకు పలువురు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదర సోదరీమణుల ప్రత్యేక ప్రార్థనలతో చర్చి ప్రాంగణాలు. క్రిస్మస్ కేకును కట్ చేసి, అందరితో పంచుకున్నారు. మానవాళి శ్రేయస్సు కోసం యేసు క్రీస్తు,పశువుల పాకలో జన్మించారని, ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. తనను తాను తగ్గించుకున్న వారే హెచ్చించబడతారని యేసు క్రీస్తు వివరించిన బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. లోక రక్షకుని జన్మదినాన్ని యావత్తు ప్రపంచం భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటుందని తెలిపారు. అర్ధరాత్రి వరకు ప్రజలు చర్చిలో ప్రార్థన నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

జనసేన కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి %ఉ% విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దైవజనులు పాస్టర్ కరుణాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ విశిష్టతను మరియు క్రీస్తు యేసు యొక్క బోధనలు గొప్పతనం గురించి తెలియజేశారు. ఈ సందరరేగా అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక యూనివర్సల్ పండుగ క్రిస్మస్ పండగన్నారు. కరుణ, క్షమా, ఆనందంతో నిండిన ప్రేమను తోటి వారికి అందించాలని ఏసుక్రీస్తు చేసిన బోధనలు మానవులకి ఆదర్శప్రాయం అని అన్నారు. క్రైస్తవుల యొక్క పూర్తి మద్దతు వారి ఆశీర్వాదం పవన్ కళ్యాణ్ పై ఎల్లవేళలా ఉండాలని, పవన్ కళ్యాణ్ లాంటోళ్లు క్రైస్తవులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తారని ఆకాంక్షించారు.అలాగే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రిస్మస్ వేడుకలలో జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు కామళ్ల సోమనాదం, జనసేన 7వ డివిజన్ అధ్యక్షురాలు దోమకొండ మేరీ , జనసేన నాయకులు ఎన్ఎస్. ప్రదీప్ రాజు, మద్దెల రామకృష్ణ, సోంపాక చినబాబు, వీర మహిళలు రావూరి కల్పన, అచ్చిత , కృష్ణ, పెన్నా రీజినల్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి, ఏపీ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్కె దివాకర్, ఏపీ వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల వెంకటేష్, విజయవాడ నగర కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు, ధార్మిక కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - ఘంటసాల : అంబేద్కర్ నగర్లోని సీఎస్ఐ చర్చి, ఐఈఆర్ఎఫ్ చర్చిలలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఇమ్మానియేల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేతలు ఎన్నారైలు అనూష -ప్రదీప్ దంపతుల కుమార్తె నీసా కేట్లిన్ కిడ్డీ బ్యాంకులో భద్రపరచుకున్న నగదుతో చీరలు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇమ్మానియేల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు , హైకోర్టు న్యాయవాది గద్దె కోటినాగులు- సుభాషిణి దంపతుల చేతుల మీదుగా రూ.80 వేలు విలువ గలిగిన చీరలతో పాటు వందలాది మంది విశ్వాసులకు అన్న సమారాధన నిర్వహించారు. మొదట చర్చలలో కేక్ కోసి విశ్వాసులకు పంపిణీ చేశారు, పాస్టర్లు సురేష్, ఏసు పాదాలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు తోపాటు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సంచారజాతుల పిల్లలతో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - చల్లపల్లి: చల్లపల్లి కరెంటు ఆఫీసు సమీపంలో గుడారాల్లో నివసిస్తున్న సంచార జాతులకు చెందిన కుటుంబాల చిన్నారులతో కలిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. శాంతాక్లాజ్ టోపీలను చిన్నారులను అందించి వారితో కలిసి కేక్ కట్ చేశారు.

రేపూడిని రెండుగా విభజించవద్దని
గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర- ఎ.కొండూరు: అగ్రవర్గానికి చెందిన కొందరు నాయకులు గత 30 ఏళ్లుగా అన్నదమ్ముల్లా కలిసి ఉన్న కొత్త రేపూడి గ్రామపంచాయతీ నుండి పాత రేపూడి గ్రామాన్ని విడగొట్టాలని కుటీల రాజకీయాలు చేస్తున్నారని, అధికారులు రేపూడి గ్రామపంచాయతీ నుండి పాత రేపూడి గ్రామాన్ని విభజిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఎ.కొండూరు మండలం రేపూడి గ్రామానికి చెందిన 7వ వార్డుకు చెందిన కొప్పుల రాణి, 4వ వార్డుకు చెందిన గద్దల జ్యోతి, బత్తుల క ృష్ణ, మాజీ సర్పంచ్ బత్తుల జమలయ్య, మాజీ ఎంపీటీసీ ఎం.మార్తమ్మ మాజీ సర్పంచ్ చాపల మడుగు వెంకయ్య, తనయుడు చాపల మడుగు కుటుంబరావు, బూత్ కన్వీనర్ బత్తుల వెంకటకృష్ణ, మలమంటి ఏలియా, విమర్శించారు. కొత్త రేపూడి గ్రామపంచాయతీ నుంచి పాత రేపూడి గ్రామాన్ని విడగొట్టవద్దని కోరుతూ గురువారం సిఎస్ఐ చర్చి వద్ద ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల చెందిన నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాత రేపూడి గ్రామాన్ని అన్ని రంగాల్లో మౌలిక సదుపాయాల రూపకల్పనలో అభివృద్ధి చేసి ఉందని, ఇంకా ప్రత్యేకంగా అభివృద్ధి చేయవలసిన అవసరం లేదన్నారు. ఇప్పటికే గ్రామంలో అంతర్గత రహదారులన్ని, సిసి రోడ్లుగా అభివృద్ధి చెంది ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కూడా అర్హులైన పేదలందరికీ సక్రమంగా అందుతున్నాయన్నారు. తమలో ఎటువంటి వర్గ బేధాలు లేవన్నారు. ఇది కేవలం కొందరు అగ్రవర్గాల వారు పన్నిన కుట్రని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ విడిపోతే అన్ని రకాలుగా మనమే నష్టపోతామన్నారు. గ్రామాభివృద్ధి అంటే పంచాయతీ విడిపోతే జరిగేది కాదని, మన గ్రామ పంచాయతీని మనమందరం కలిసి అన్ని విధాలగా అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండి ఒకే గ్రామపంచాయతీగా ఉండే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అన్నదమ్ముల వలె కలిసి వున్న గ్రామాన్ని రెండుగా విభజించి గొడవలు సృష్టించవద్దని కోరారు. గ్రామస్తుల ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అధికారులు పనిచేయకుండా సహకరించాలని కోరారు. ఇప్పటికే గ్రామంలో 90 శాతం మంది వ్యతిరేకిస్తున్నారని, ఇప్పటికే రెండుసార్లు అధికారులు గ్రామసభ నిర్వహించి గ్రామస్తులు అభిప్రాయాన్ని సేకరించి, వారి మనోభావాలను జిల్లా కలెక్టర్, డిపిఓకు పంపించారని తెలిపారు. కొత్తగా గ్రామాన్ని విడదీయాలంటే గ్రామ జనాభా 3వేలకు తగ్గకుండా ఉండాలని, గ్రామ గ్రామానికి మధ్య వ్యత్యాసం3 కిలోమీటర్లు ఉండాలని, గ్రామానికి సరిపడా ఆర్థిక వనరులు కూడా లేవన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త రేపూడి గ్రామపంచాయతీని రెండు గ్రామపంచాయతీలుగా విభజించటం సాధ్యపడదని ఎంపీడీవో, బొజ్జగాని శ్రీనివాసరావు, అధికారులు, ఇప్పటికే తెలియపరచారని తెలిపారు. కలిసున్న గ్రామాన్ని రెండుగా విడదీయాలని చూస్తే సహించేది లేదని, ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రెండు గ్రామాల మధ్య వ్యత్యాసం ప్రస్తుతం రెండు కిలోమీటర్లు ఉందని అధికారులు తెలియపరిచారన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కలిసున్న కొత్త రేపూడి గ్రామాన్ని విభజించవద్దని గ్రామస్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు విజయరావు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

సైకిల్‌పై శబరిమలైకు..

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట నుంచి విరుముడులతో ముగ్గురు భక్తులు శబరిమలైకి గురువారం విస్సన్నపేట నుంచి బయలుదేరి వెళ్లారు. స్థానిక అయ్యప్ప జ్యోతిపీఠంకు చెందిన భక్తులు సూదాబత్తుల శ్రీనివాసరావు, మల్లికేశ్వరపు జగదీష్, సూదాబత్తుల అవినాష్ అనే భక్తులు ఇందుకు సిద్ధమై, స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం గురుస్వాముల నుంచి విరుముడులు స్వీకరించారు. అక్కడి నుంచి సైకిల్‌పై వారు బయలుదేరి వెళ్లగా, సహచర గురుస్వాములు కోసూరు ప్రసాద్, ఎన్‌వి.కుటుంబరావు, మాచిన అరవింద్ వీరిని సాగనంపారు.

మహిళ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-గన్నవరం: హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్‌లో మహిళ అనుమానాస్పద మృతి చెందింది. ఏలూరు రోడ్డు పశువుల సంత ఎదురుగా ఉన్న బిల్డింగ్ 3 అంతస్థులో భార్యాభర్తలు నివాసం ఉంటున్నారు. చనిపోయిన మహిళ మొహానికి కవర్లు తగిలించి ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. భార్యాభర్తల గొడవ కారణంగానే ఇలా జరిగి ఉంటుందని అనుమానం. భార్య విజయనగరం, భర్తది తిరువూరు ఘటనా స్థలంలో క్లూస్ టీం మరియు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నామని పెదపాడు పోలీసులు తెలిపారు.

నగరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : మచిలీపట్నంలోని పలు చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు గురువారం జరుపుకున్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. శాంతి, కరుణ, ప్రేమల కలబోత క్రిస్మస్ పండుగ అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నోబెల్ కాలనీలోని నోబెల్ చర్చి లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన లో పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ సమీపంలోని హైనీ చర్చిలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుప్తా సెంటర్‌లో మల్కాపట్నం అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా జరగాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్ , మాదివాడ రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ చల్లపల్లి సాధన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - చల్లపల్లి: స్వచ్ఛ చల్లపల్లి సేవా కార్యక్రమం 11 సంవత్సరాలుగా కొనసాగిం చటం స్ఫూర్తిదాయకమని ఒంగోలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పురుషోత్తం డాక్టర్ ఉదయిని దంపతులు అన్నారు. గురువారం 3693వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో కుమార్తె డాక్టర్ స్వాతి, అల్లుడు డాక్టర్ సందీప్లతో కలిసి పాల్గొన్నారు. స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి స్వచ్ఛసేవలో పాల్గొన్నారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దొప్పలపూడి వెంకటేశ్వర్లు దంపతులు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొని సేవలందించి వైద్యదంపతుల, కార్యకర్తల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారంతా కలిసి మొక్కలను నాటారు. స్వచ్ఛ చల్లపల్లి సాధన కోసం అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్ట్కు డాక్టర్ పురుషోత్తం- డాక్టర్ ఉదయిని దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డిఆర్కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు. గురువారం 35మంది స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొని సేవలందించారు.

వాడవాడలా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గుడివాడ : లోకరక్షకుడు నేడు పుట్టెను.. అల్లెలూయ.. ఆమెన్ అంటూ పట్టణంలోని పలు చర్చిలలో బాలయేసు జన్మదిన వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. క్రీస్తు ఆగమనాన్ని స్వాగతిస్తూ పలు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గీతాలాపనలు చేశారు. బుధవారం రాత్రి నుండే ఆర్‌సియం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తేరాజమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. రాత్రి 11 గంటల సమయంలో స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, ప్రతాప్‌లు, గుడ్‌మన్‌పేట చర్చిలో విచారగురువులు ఎం.లూయిస్‌రాజు, కె.దేవాకుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సందేశాన్ని అందించి క్రీస్తు జనన పశువుల కొట్టం(స్క్రిబ్) ప్రారంభించి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో జరిగిన వేడుకల్లో వేలాది మంది ప్రజానీకాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 2024 సంవత్సరాల క్రితం ఏ పాపము ఎరుగని కన్య మరియను ఎన్నుకుని దేవదూతలను ఆమె వద్దకు పంపించి శుభవచనాలు పలికారన్నారు. నీవు తల్లివి కాబోతున్నావని గాబ్రియేలు దేవదూత చెప్పిన మాటలకు మరియ కలత చెంది పురుషుని ఎరుగని నాకు ఏవిధంగా జరుగుతుందని ప్రశ్నించిందన్నారు. ఆ దేవాదిదేవుడు తన కుమారుడిని నీ ద్వారా ఈ లోకానికి తీసుకురావాలని తలంపుతోనే ఇది సాధ్యం చేస్తారన్నారు. 9నెలల అనంతరం మరియమాతను బెత్లెహెంలోని ఒక పశువుల పాకలో ఏసు జననం జరిగిందన్నారు. ఏసు పుట్టుకను తెలుసుకున్న ముగ్గురు జ్ఞానులు బెత్లేహెంకు వచ్చి వారి వెంట తీసుకువచ్చిన బంగారం, సాంబ్రాణి, వస్త్రాలను బాలయేసుకు సమర్పించారన్నారు. ఆనాటి నుండి ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25వ తేదీన క్రీస్తు జననానికి సూచికగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవటం జరుగుతుందన్నారు. విశ్వాసులు అలపించిన గేయలు అకర్షించాయి. ఈ కార్యక్రమములో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు, బేజం సువర్ణరాజు, మెండా కిరణ్, తోట బేసర్జీ, అంతోని, క్రీస్తురాజు, భాస్కర్, వి.జీవరత్నం, విచారణపరిధిలోని సిస్టర్స్, ఉపదేశకులు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పలు చర్చిలలో...

పట్టణంలోని వాడవాడలా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్‌లోని సిఎస్ఐ చర్చిలో, సత్యనారాయణపురంలో ఫుల్‌గాస్పెల్ చర్చి నందు అప్పికట్ల జాషువ, పెద్దకాల్వసెంటర్‌లోని గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్‌లో పాస్టర్ సజ్జా బర్నబాస్, నాగవరప్పాడులోని రివైవల్ పెంతుకొస్తు మినిస్ట్రీస్, చౌదరిపేటలోని షారోను ప్రార్థనా మందిరం మందపాడులో ఫిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో, సీయోను గాస్పెల్ ఫెలోషిప్ చర్చి, పెదఎరుకపాడులోని న్యూలైఫ్ ప్రార్థనా మందిరము, బాపూజీనగర్‌లో సెయింట్ దేవదాసు చర్చి, కార్మికనగర్‌లో బైబుల్ మిషన్ సీయోను ప్రార్థనమందిరం, నాగవరప్పాడులోని క్రీస్తు ప్రేమ సువార్త మందిరం, మందపాడు కొత్తకాలనీలో బేతెస్థ ప్రార్థనా మందిరం, పంచవటీ కాలనీలో నూతన యేరూషలేము ప్రార్థనా మందిరము, పెదఎరుకపాడు ఇమ్మానియేలు చర్చిలో, బిలీవర్స్ ఫెలోషిప్, సిఎస్ఐ చర్చిలతో పాటు పట్టణంలోని పలు చర్చిలలో క్రైస్తవ బోధకులు క్రీస్తు జన్మదిన సందేశాన్ని విశ్వాసులు అందించారు.

ఆంధ్రా ట్యాక్సీ ప్రత్యేక యాప్ ఆవిష్కరణ

- పర్యాటకులకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి
- ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా టీమ్ ఎన్టీఆర్ కృషి - కలెక్టర్

విశాలాంధ్ర - విజయవాడ : ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తి అయిన సేవారంగంలో కీలకమైన పర్యాటకంలో ఎన్టీఆర్ జిల్లాను నెం.1గా నిలిపేందుకు భాగస్వామ్య పక్షాలతో కలిసి టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తుందని, ఈ క్రమంలో కొత్తగా ఆంధ్రా ట్యాక్సీ పేరుతో ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. ట్యాక్సీ, ఆటో యూనియన్ల ప్రతినిధులు, డ్రైవర్లు, పర్యాటక, రవాణా శాఖ అధికారులు తదితరులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని.. జిల్లాలో ఆధ్యాత్మిక, పర్యావరణ, చారిత్రక పర్యాటక అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయని, ఈ నేపథ్యంలో పర్యాటకులకు అందుబాటు ధరల్లో సురక్షితమైన, సంతోషకరమైన విహారయాత్ర సేవలను ఈ ప్రత్యేక యాప్ ద్వారా అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. సౌకర్యవంతమైన ప్రయాణానికి సరైన ఎంపిక ఆంధ్రా ట్యాక్సీ అని.. ఇందులో ఎన్టీఆర్ టూరిజం వివరాలు, వ్యవసాయ డ్రోన్ సేవలు, రవాణా సేవలు, సమీప పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌వోఎస్ సేవలు తదితరాలు అందాబాటులో ఉంటాయన్నారు. మొబైల్ యాప్‌తో పాటు క్యూఆర్ కోడ్, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా కూడా ఆటో, ట్యాక్సీ తదితర సేవలను బుకింగ్ చేసుకునే వీలుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

అందుబాటులో టూరిజం ప్యాకేజీలు:

ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి ఒక రోజు, రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒకరోజు ప్యాకేజీలో శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం, బెరం పార్కు, కొండపల్లి కోట, పవిత్రసంగమం (ఫెర్రీ ఘాట్), భవానీ ఐలాండ్, బాపూ మ్యూజియం, గాంధీ హిల్ ఉంటాయన్నారు.

పర్యాటక రాయబారులు మీరు..

ఆటో, ట్యాక్సీలను నడిపే మీరు జిల్లా పర్యాటక రాయబారులని, మీరు అందించే సేవలు పర్యాటకులకు మధురానుభూతులు మిగిల్చేలా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. మీ ఆతిథ్యం ఆధారంగానే విజయవాడతో పాటు జిల్లాకు కీర్తిప్రతిష్టలు పెరుగుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. యాప్ సేవలను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, పర్యాటకుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు కూడా వీలుకల్పించామన్నారు. ఉత్తమ సేవలు అందించిన వారిని సముచిత రీతిలో సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

యాప్‌లో రైడ్ బుకింగ్‌తో ప్రయాణించిన కలెక్టర్:

ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఆవిష్కరణ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మొబైల్ యాప్ ద్వారా ట్యాక్సీ, ఆటో రైడ్‌లను బుక్ చేసుకొని బెంజ్ సర్కిల్ వరకు ప్రయాణించారు. యాప్ ద్వారా అందుతున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఇన్‌ఛార్జ్ ఆర్‌టీవో కె.వెంకటేశ్వరరావు, విజయవాడ ట్యాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.సాయిప్రసాద్, కోర్ కమిటీ సభ్యులు వి.బాబూరావు, రాష్ట్ర ఆటో ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఆదిబాబు, ట్యాక్సీ, ఆటో డ్రైవర్లు తదితరుల పాల్గొన్నారు.

ధనం బోడు బౌద్ధ స్తూపాన్ని సందర్శించిన రాజేష్ కుమార్ సింగ్

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : కేంద్ర పంచాయతీ శాఖ జాయింట్ సెక్రటరీ రాజేష్ కుమార్ సింగ్ జగ్గయ్యపేటలోని ధనంబోడు బౌద్ధ స్తూపాన్ని తహసిల్దార్ మనోహర్, మున్సిపాలిటీ డి. ఈ శివ కోటేశ్వర రావు,ఎ. ఈ హనుమంతరావు లతో కలిసి సందర్శించారు. 2200 సం.లు పైగా చరిత్ర కలిగిన జగ్గయ్యపేట ధనం బోడు బౌద్ధ స్తూపం ప్రాముఖ్యత గురించి రాజేష్ కుమార్ సింగ్‌కు వివరించారు. ఈ స్థూపాన్ని అభివృద్ధి చేయటానికి తగు చర్య లు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సమీప బౌద్ధ స్తూపా లైన మునగచర్ల , గుమ్మడిదూరు బౌద్ధ స్థూపాలు అన్ని కలిపి పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు ఆయనకు వివరించారు.

సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: పట్టణంలోని అబ్దుల్ కలాం ఆటో యూనియన్, హృదయ స్పందన సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిల్లకల్లు విఆర్ స్కూల్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, జియాలజిస్ట్ ధరణికోట వెంకటరమణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో వర్కర్స్ సంక్షేమానికి తన వంతు సహాయం గా యూనిఫామ్ నిమిత్తం 100 మీ. ల వస్త్రాన్ని అందజేయనునట్లు ప్రకటించారు. ఇన్సూరెన్స్, బ్యాడ్జెస్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. తొలుత కేక్ కటింగ్ చేసి పేదలకు వస్త్రాలను, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హృదయ స్పందన సేవాసమితి అధ్య క్షుడు వేల్పుల మాణిక్యరావు, వెంకటాద్రి, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎస్ వెంకట్, వేల్పుల జ్ఞాన రత్నం అన్నెపాక దుర్గారావు నటుకుల రవి ఎం నరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు ఉక్కు కాకాని

విశాలాంధ్ర - ఉయ్యూరు : స్వాతంత్ర్య సమరయోధుడిగా, పిసిసి అధ్యక్షుడుగా భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన దివంగత కాకాని వెంకటరత్నం నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయుడని మండలంలోని ఆకునూరు గ్రామ సర్పంచ్ బోలి వసంత కుమార్ అన్నారు. కాకాని వెంకటరత్నం 53వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో ఆయన కాంస్య విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కాక జిల్లాకు ఆయన పుట్టిన గ్రామానికి చేసిన సేవలు ఆ నిర్వచనీయమని కొనియాడారు. జిల్లాలో పాడి పరిశ్రమను కాపాడేందుకు ప్రసిద్ధిగాంచిన విజయ డైరీ ని నెలకొల్పటంలో ఆయన కీలకపాత్ర పోషించారని అలాగే గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ జిల్లా పరిషత్ హై స్కూల్ పోస్ట్ ఆఫీస్ వంటి ఎన్నో నెలకొల్పారని ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు ఈ కార్యక్రమంలో కాకాని మనవడు కాకాని విజయ్ కుమార్ త్రినేత్ర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా కూనసాని చిన్నా

విశాలాంధ్ర - కృత్తివెన్ను : కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా కూనసాని వెంకటరత్నరావు (చిన్నా) ను పార్టీ నియ మించింది. టిడిపి జిల్లా పార్టీ నుండి నియామక పత్రం అందినట్లు చిన్నా గురువారం పత్రికా ప్రకటనలో వివరించారు. తనను బాధ్యతా యుతమైన పార్టీ పదవి లో నియమించిన పార్టీ అధిష్టానానికి, స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. మరింత బాధ్యతగా పార్టీకి సేవలు అందిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు తెలి పారు. తనకు సహకరిస్తున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

డాక్టర్ జయలక్ష్మి మృతి

నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వమండలం కూచిపూడి పెదపూడి సెంటర్లో ఆరు దశాబ్దాలకుపైగా వైద్యురాలుగాసేవలందించిన డాక్టర్ మొవ్వ జయలక్ష్మి బుధవారం రాత్రి మృతి చెందారు. స్థానికంగా శ్రీదేవి నర్సింగ్ హోమ్ ద్వారా (భార్యాభర్తల ఆసుపత్రి) రోగులకు ఎన్నో సేవలు అందించిన ఆమె మృతి సమాచారం తెలుసుకొన్న ఈ ప్రాంత వాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి విషాద వదనంలో మునిగిపోయారు. ఈమె భర్త డాక్టర్ మొవ్వ శ్రీరామచంద్రరావుకొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. హైదరాబాదులో ఆమె కుమారుని ఇంటి వద్ద తనువు చాలించిన ఆమె పార్థివ దేహాన్ని మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య కుటుంబ సభ్యులు, కృష్ణాజిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు పావులూరి వెంకటేశ్వరరావు (పసి) వెళ్లి నివాళులర్పించారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

కట్టుబట్టలతో మిగిలిన తల్లీ , కుమార్తెలు

విశాలాంధ్ర - చల్లపల్లి : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమైన సం ఘటన చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. రామానగరం తోటవారి బజారులో బడ్డీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వెలగం అనూరాధకు చెందిన తాటాకు ఇంట్లో ఒక్కసారిగా మంటలులేచాయి. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా ప్రదేశానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ప్రమాదంలో వస్తు సామాగ్రి కాలిపోవటంతో కట్టుబట్టలతో మిగిలారు. భర్త లేకపోవటంతో బడ్డీకొట్టు నడుపుకుంటూ ఉదయం టిఫిన్ అమ్ముకుని జీవనం సాగిస్తున్న అనూరాధకు పెద్దకుమార్తె తల్లికి చేదోడువాదోడుగా ఇంటిదగ్గరే ఉంటుండగా, చిన్నకుమార్తె ఇంటర్ చదువుతోంది. ఫీజుకోసం వారాల వారి దగ్గర అప్పుతీసుకున్న రూ. 15వేలు కూడా మంటల్లో కాలిపోయినట్లు బాధితులు చెప్పారు.

పారిశ్రామిక వాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు : యార్లగడ్డ

విశాలాంధ్ర - గన్నవరం : మల్లవల్లి పారిశ్రామిక వాడలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పారిశ్రామిక వేత్తలకు హామీ ఇచ్చారు. మల్లవల్లి నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీసెస్ సొసైటీ కమిటీ(ఐలా)ని ఇటీవల నూతనంగా ఏర్పాటు చేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు గురువారం గన్నవరం టీడీపీ కార్యాలయంలో యార్లగడ్డను మర్యాదపూర్వకంగా కలిసి పారిశ్రామికవాడ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పారిశ్రామిక వాడలో విద్యుత్ అంతరాయాలను నివారించాలని, కొత్తగా పరిశ్రమల నిర్మాణానికి అనువుగా భూములు మెరక చేసేందుకు మట్టి లభ్యం కావడం లేదని, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. పారిశ్రామిక వేత్తలు ప్రస్తావించిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరా అంతరాయాలు నివారించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ కేంద్రం మంజూరు అయిందని సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇతర సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గొట్టుముక్కల రవికుమార్, ఉపాధ్యక్షులు వంటిపల్లి వెంకట కిరణ్, కార్యదర్శి తాడపనేని మురళీధర్, కార్యదర్శి సంబంగి ఫణీంద్ర, కోశాధికారి వంశీకృష్ణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - విజయవాడ : బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బిబిఏ హాల్ ప్రాంగణంలో గురువారం అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే భాషా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో సినీ నటుడు రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి బార్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుకోకుండా విజయవాడ వచ్చానని, ఎంతో ప్రతిష్టాత్మకమైన బెజవాడ బార్ న్యాయవాదుల సమక్షంలో క్రిస్టమస్ పండగ జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.బెజవాడ బార్ నుండి మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ, ప్రస్తుత సులసిటర్ జనరల్ కనకమేడల రవీంద్ర, సినీ నటులు కూడా ఎంతోమంది గొప్పవారు ఉన్నారని అన్నారు .తను కుమారుడు వేల్పుల ఆదిత్య సుప్రీంకోర్టులో న్యాయవాదిగా చేస్తున్నారని సభ్యులు సహకారం అవసరమని తెలిపారు. టీడీపీ రాష్ట్ర ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సినీ రంగంలో ప్రముఖ హీరోగా ఉంటూ తన కుమారుడని న్యాయవాద వృత్తి లోకి తీసుకొని వచ్చి తన కొడుకు ద్వారా చట్టాన్ని కాపాడే బాధ్యత స్వీకరించిన సినీ హీరో రాజ్ కుమార్ అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అధ్యక్షులు ఎ కె బాష మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ రోజు సినీ నటుడు రాజ్ కుమార్ విజయవాడ న్యాయవాదుల వద్దకు వచ్చి క్రిస్టమస్ ఫకేకు కట్ చేసి పండుగను జరుపుకోవడం అంతా ప్రభువు ఆశీస్సుల వల్లనే బెజవాడ బార్ కి వన్నె తెచ్చి జీసస్ మార్గంలో నడవాలని కోరారు .ఈ సందర్భంగా అనంతపురం న్యాయవాది, మాజీ ఉపాధ్యక్షులు అయినా ఆది, నందిగామ బార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఆజాద్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎన్ బాల, జనరల్ సెక్రెటరీ కె.వి.రంగారావు , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ శ రాజ్యలక్ష్మి పెండెం ప్రముఖ న్యాయవాది షేక్ అనీఫ్, జాన్ విక్టర్ , సీనియర్ జూనియర్ న్యాయవాదులు హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

భద్రాద్రి పల్లకి పాదయాత్ర

విశాలాంధ్ర - గంపలగూడెం : మండలంలోని సత్యాలపాడు గ్రామం నుంచి తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా పల్లకి పాదయాత్ర గురువారం మధ్యాహ్నం మండలంలోని సత్యాలపాడు గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. శ్రీ సత్యాంబకేశ్వర గురుస్తాన్ వ్యవస్థాపక అధ్యక్షులు తోక చిచ్చు. హనుమంత రాజు ఆధ్వర్యంలో తోక చిచ్చు. రామరాజు పర్యవేక్షణలో పాదయాత్ర ప్రారంభమైంది. ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వాముల వారికి ప్రత్యేక పూజలు ,అలంకరణ గావించారు .అనంతరం పాదయాత్రకు వస్తున్న 520 మంది పాదయాత్రికులకు మెడలో వస్త్రం ,జండాలు అందజేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సత్యాలపాడు నుంచిపాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్రలకు ప్రతిరోజు టిఫిను, భోజనం , వసతి అన్ని సత్యంబకేశ్వర్ గురిస్తాన్ వారే సమకూర్చడం జరుగుతుంది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం అనంతరం పాదయాత్రికులు స్వామివారిని దర్శించుకుని తిరుగు పయనవుతారు. 18 సంవత్సరాల నుంచి ఈ పాదయాత్ర ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు హనుమంత రాజు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ పర్వదినం

విశాలాంధ్ర - చల్లపల్లి : క్రిస్మస్ పర్వదినాన్ని గురువారం గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చల్లపల్లి మండలం సాలిపేట ఆర్సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. క్రీస్తు బోధనలు ఆచరించటం ద్వారా ప్రపంచ శాంతి లభిస్తుందని చర్చి ఫాదర్ బిరుదుగడ్డ రవి కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, కరుణలతో జీవన విధానాలను కొనసాగించాలని సూచించారు. పురిటిగడ్డలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఐవీఎం డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ రోజా దంపతులు క్రిస్మస్ సందేశమిచ్చారు.

నేడు రెవెన్యూ గ్రామసభ

విశాలాంధ్ర - విస్సన్నపేట : విస్సన్నపేట పంచాయతీ పరిధిలో వ్యవసాయ భూముల రీసర్వేకు సంబంధించిన గ్రామసభ శుక్రవారం నిర్వహించనున్నట్లు తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక నూజివీడు రోడ్డులోని సచివాలయం-2 ఆవరణలో ఉదయం 10గంటలకు ఈ సభ ప్రారంభమవుతుందని ఆమె పేర్కొన్నారు. వివిధ చెరువుల పరిధిలోని ఆయకట్టు రైతులు, నీటిసంఘాల బాధ్యులు, సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె సూచించారు.

జనవరి 12న ఎన్జీజివోస్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఎన్నికలు

- 3న నామినేషన్ల స్వీకరణ
- ఎన్నికల అధికారి కె.జగదీశ్వరరావు

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖకు ఎన్నికలకు నోటిఫికేషన్ ను విడుదల చేస్తున్నట్లు ఎన్నికల అధికారి ఏపీ ఎన్జీజివోస్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఈనెల 29 న ఎన్జీజీవోస్ హోమ్ నందు పబ్లిష్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు., ఎన్నికలకు నామినేషన్లు జనవరి 3 వ తేదీన స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా శాఖకు సంబం ధించి ఒక అధ్యక్షుడు, ఒక సహధ్యక్షులు, ఒక కార్యదర్శి, ఒక కోశాధికారి,ఒక కార్యనిర్వాహక కార్యదర్శి, ఐదు ఉపాధ్యక్షులు ఒక మహిళా ఉపాధ్యక్షురాలు, ఐదు సంయుక్త కార్యదర్సులు , ఒక మహిళ సంయుక్త కార్యదర్శి కలిపి మొత్తం 17 పోస్టులకు ఎన్నికలు నిర్వ హించనున్నట్లు నోటిఫికేషన్ లో ఆయన పేర్కొన్నారు. జన వరి 3వ తేదీన నామినేషన్లు స్వీకరిస్తామని, అదే రోజు నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా ప్రచురణ నిర్వహిస్తామన్నారు. ఒక్కొక్క పోస్ట్‌కు ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయితే అదే రోజున ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటిస్తామని ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేస్తే 12 వ తేదీన ఎన్నికలు నిర్వహించి అదేరోజు కౌంటింగ్ అనంతరం ఫలితాలను ప్రకటించనున్నట్టు ఎన్నికల అధికారి జగదీశ్వరరావు తెలిపారు.ఈ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సహాయ ఎన్ని కల అధికారిగా రాష్ట్ర సంఘ ప్రచార కార్యదర్శి బి.జానకి పర్య వేక్షకుడిగా రాష్ట్ర కార్యదర్శి వి.సుబ్బారెడ్డి వ్యవహరిస్తారని ఎన్నికల అధికారి జగదీశ్వరరావు ప్రకటనలో పేర్కొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడూరు గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా రూరల్ జోన్ డీసీపీ లక్ష్మీనారాయణ, మైలవరం సబ్ డివిజన్ ఎసిపి శ్రీ ప్రసాద్ రావు, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ గిరిబాబు, ఎ. కొండూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్ముడు,సిబ్బంది గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, పోక్సో కేసులు, నిషేధిత మద్య పదార్థాలు వంటి అంశాల పైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బైక్ నడిపే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని, మైనర్ పిల్లలు డ్రైవింగ్ లు చేయవద్దని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని తగు జాగ్రత్తలు తెలియజేశారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి కూడా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్టులు,ఓటిపి నేరాలు, ఆన్లైన్ పెట్టుబడులు, సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. యువత నిషేధిత మత్తు పదార్థాలు జోలికి వెళ్లవద్దని వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవటం గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు.చదువుకునే పిల్లలు ప్రేమ పేరుతో చదువు పాడు చేసుకోవద్దని, మైనర్ పిల్లల పట్ల అందరూ సక్రమైన ప్రవర్తన కలిగి ఉండాలని వారితో అసభ్యంగా ప్రవర్తించకూడదన్నారు.ఈ సభకు గ్రామ పెద్దలు గ్రామస్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారని ఎస్సై మహా లక్ష్మణుడు తెలిపారు.

పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు

విశాలాంధ్ర - మోపిదేవి : తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు తప్పక లభిస్తుం దని దివి మార్కెట్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కమిటీని బుధవారం ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రావి రత్నగిరి నూతన కృష్ణా జిల్లా కమిటీ లో జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ప్రకటించారు.దీంతో మోపిదేవిలో రత్నగిరికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు తో పాటు పలువురు టిడిపి శ్రేణులు రత్నగిరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్యాయాలను, అరాచ కాలను ప్రజల్లోనికి తీసుకు వెళ్లడంలో రత్నగిరి ముందంజలో నిలిచేవారని కొని యాడారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ గెలుపులో రత్నగిరి కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో నాగయతిప్ప పిఎసిఎస్ చైర్మన్ బళ్లా సీతారామ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జ్ కొలుసు శివ రాజేష్ (బంటి), మచిలీపట్నం పార్లమెంటు పార్టీ మహిళా విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి దివి యుగంధరి, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుప్పాల యేసు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -కంచికచర్ల : కంచికచర్ల పట్టణంలో గురువారం జరుగనున్న ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం అధినేత మండల సుధాకర్ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం అండ్ఎంవిఆర్ టెక్స్టైల్స్ (రోశయ్య గారి బట్టల దుకాణం) 59వ వార్షికోత్సవం సందర్భంగా కంచికచర్ల పోలీస్ స్టేషన్ పక్కన, నందిగామ ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరం ఏర్పాటుచేసిన్నట్లు సుధాకర్ తెలిపారు. కంచికచర్ల పరిసర ప్రాంత ప్రజలు కంటి సమస్యలు ఉన్నవారు ఉచిత కంటి పరీక్ష శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందాలని మండల సుధాకర్ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - విస్సన్నపేట : విస్సన్నపేటలో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్సీయం, సీఎస్ఐ, పెంతుకోస్తు తదితర ప్రార్థనామందిరాల్లో మతబోధకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీజేఆర్ నగర్‌లోని సీఎస్ఐ చర్చిలో విస్సన్న పేట ఎంపీపీ గద్దల మల్లయ్య ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు.

విద్యాభివృద్ధి దిశగా సామాజికాభివృద్ధి సాదిద్ధాం

విశాలాంధ్ర - విస్సన్నపేట : విద్యాభివృద్ధి ద్వారా సామాజికాభివృద్ధి సాధించి, సంఘటితంగా బలోపేతమ వ్వాలని కాకతీయ కమ్మసేవాసమితి రాష్ట్ర కార్యదర్శి బెజవాడ వెంకట్రావు అన్నారు. స్థానిక కాకతీయ కమ్మసేవాసమితి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షుడు, కమ్మసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వీరమాచినేని అమరేంద్రప్రసాద్ విగ్రహావిష్కరణ సందర్భంగా జరిగిన సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. సంఘస్తులంతా తమ సంఘాభివృద్ధికి తోడ్పడటంతోపాటు, ఇతర సామా జికవర్గాల అభ్యున్నతికి తమవంతు సహకారం అందిస్తూ, ఉన్నతంగా వ్యవహరించాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు తొండెపు దశరథ జనార్ధన్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు, ప్రవాస భారతీయుడు వల్లభనేని గిరి బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్నాటి శ్రీనివాస చక్రవర్తి, డా.ఎన్‌టి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

బహిరంగ సభ జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఐ శతాబ్ది ఉత్స వాల సందర్భంగా గుంటూరులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. సీపీఐ శత వార్షికోత్స వాల ముగింపు సందర్భంగా వారోత్సవాలు నిర్వహణలో భాగంగా గురువారం చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో సీపీఐ జెండాను కోట మాల్యాద్రి ఆవిష్కరిం చారు. అనంతరం సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్య దర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 26న గుంటూరు అశోక్ నగర్‌లో బహిరంగ సభ ఉదయం 10 గంటలకు జరుగు తుందని చెప్పారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నట్లు వెల్లడించారు. తొలుత గుంటూరు లాడ్జిసెం టర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తారని, జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తాడిత పీడిత ప్రజల కోసం అహర్నిశలు పోరాడి, కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడటమే భారత కమ్యూ నిస్టు పార్టీ లక్ష్యమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొ ని, స్వాతంత్ర్యం సిద్ధించేంతవరకు పోరాటం కొనసాగిం చిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఏఐటీయూసీ కార్మిక సంఘం ద్వారా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో కార్మికులను మమేకం చేసి స్వాతంత్ర్యం సిద్ధించేంత వరకు పోరాడి 44 కార్మిక చట్టాలను తెచ్చిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. రాజభరణాలు రద్దు, రాజ సంస్థానాలు విలీనం, బ్యాంకులు జాతీయకరణ చేపట్టేంత వరకు పోరాటాలు కొనసాగించి భూసంస్కరణ చట్టాలు తేవాలని దున్నేవానిదే భూమి అంటూ రాష్ట్రవ్యాప్తంగా చంద్ర రాజేశ్వరరావు సారధ్యంలో భూ పోరాటాలు కొనసాగించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచిపెట్టినట్లు గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్‌లుగా మార్చిందని విమర్శించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాలను 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని చెప్పారు. రైల్వే, బీఎస్ఎన్ ఎల్, విమానయానంతో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమను సైతం ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం చూడటం అత్యంత దుర్మార్గమన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులను దెబ్బకొట్టే విధంగా రైతాంగ మూడు నల్లచట్టాలను ప్రవేశపెట్టిందని విమర్శిం చారు. ఈ నల్లచట్టాలను తిప్పికొట్టేందుకు ఢిల్లీ నడివీధు లలో 545 రైతు సంఘాలు వంట వార్పు చేసుకుంటూ ఢిల్లీని అష్టదిగ్బంధనం చేస్తే ముక్కు నేల రాసిన మోదీ నేను చేసిన మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకుంటు న్నానని చెప్పి రద్దు చేయకుండా తాత్కాలికంగా ప్రక్కన పెట్టిన మహోఘనుడన్నారు. రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉయ్యూరు సీతారామయ్య, ఉయ్యూరు సాంబశివరావు, సింహాద్రి తాండవకృష్ణ, జమ్ముగాని వెంకటస్వామి, వై.శివయ్య, ఎల్.కోటేశ్వరరావు, ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర- మంగళగిరి : పెదవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ఎల్‌ఓసీ చెక్కును టీడీపీ నాయకులు అందజేశారు. పెదవడ్లపూడి గ్రామానికి చెందిన దాసరి కృష్ణకుమారికి ఎల్‌ఓసీ రూ.6,75,300ల చెక్కును టీడీపీ నాయకులు అందజేశారు. ఎల్‌ఓసీ చెక్కు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కు అందజేసిన వారిలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చింతల ఏడుకొండలు, యోమినేని సుధాకర్ బాబు, కంచర్ల బద్రి, షేక్ ఖాసీం, జవ్వాది రామారావు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ

విశాలాంధ్ర-తాడేపల్లి : చిర్రావూరులో అయ్యప్ప స్వామి 18వ పడి పూజ గురువారం సాయంత్రం కన్నుల పండువగా జరిగింది. చిర్రావూరులోని శ్రీ ప్రసన్న లలిత నాగేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో కేరళ తంత్రి మధు నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 18 పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి 18 మెట్లను పూలమాలలతో అలంకరించి గణపతి, కుమార స్వామి, శివుని విగ్రహాలను ప్రతిష్ఠించి, ఉదయం గణపతి పూజతో ప్రారంభించి, సుదర్శన హోమం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, కలశం, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణంతో చిర్రావూరు ప్రాంతమంతా మారుమోగింది. కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. దప్పు శ్రీను బృందంచే భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారికి కేరళ తంత్రి మధు నంబూద్రి చేతుల మీద శాలువా కప్పి పూలదండలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి సత్యనారాయణ, కొమ్మారెడ్డి కిరణ్, దాసరి కృష్ణ, కొల్లి శేషు, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, కాసారగడ్డ శ్రీనివాసరావు, చిగురుపాటి సుబ్బారావు, వీరిశెట్టి శ్రీనివాసరావు, అరవపల్లి శ్రీనివాసరావు, నల్లిబోయిన శ్రీనివాసరావు, మక్కపాటి యేసు ప్రసాద్, గాదె బసివిరెడ్డి, అనిల్, లాల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడి

విశాలాంధ్ర-పెదకాకాని : పోలీస్ స్టేషన్ పరిధిలో పెదకాకాని సీఐ ఉత్తర్వులు ప్రకారం ఎస్సై రామకృష్ణ, సిబ్బంది పేకాట ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడులు చేశారు. నంబూరు విజయభాస్కర్ నగర్ పంచాయతీ కార్యాలయం వెనుక ఒక పాడుబడిన షెడ్డులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుంచి 5 మొబైల్ ఫోన్స్, రూ.5200లు నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను తదుపరి చర్యల కోసం పెదకాకాని పోలీస్ స్టేషన్ తరలించారు.

23వ డివిజన్‌లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పట్టిచెరుకూరు : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 23వ డివిజన్ రఘురాం నగర్‌లో తెలుగుదేశం పార్టీ అంగన్‌వాడీ సాధికార సంస్థ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాం నవమి ఆధ్వర్యంలో 27వ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లాం నవమి మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా కులమతాలకతీతంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. డివిజన్‌లోని ప్రతిఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

విశాలాంధ్ర-పెదకాకాని : గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా అమలు చేస్తున్న 'సంకల్పం - మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం' కార్యక్రమంలో భాగంగా పెదకాకాని సీఐ నారాయణ స్వామి ఉత్తర్వులు ప్రకారం ఎస్ఐ రామకృష్ణ నంబూరు సెంటర్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల వలన జరిగే అనర్థాలను ఎస్సై రామకృష్ణ ప్రజలకు వివరించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న అందరితో మాదక దవ్యాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజల మధ్యన క్రిస్మస్ తాత

విశాలాంధ్ర-తాడేపల్లి : వేకువజామున తెలతెల వారుతుండగానే ప్రజల మధ్యకు బహుమతులు తీసుకొని క్రిస్మస్ తాత విచ్చేశారు. పేదలందరూ అత్యంత ఉత్సాహంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా సీతానగరంలోని బోటీ వద్ద గల పుష్కర బాధితుల పేదల ఇళ్ల వద్ద ప్రజల మధ్యలో క్రిస్మస్ తాత గురువారం ప్రత్యక్షమయ్యాడు. ఆనందోత్సవాలతో ఆ ప్రాంతంలోని ప్రజలు క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు. సీపీఎం కేఎల్ రావు కాలనీ కార్యదర్శి మేరీ కార్యక్రమానికి నేతృత్వం వహించారు.

క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం: ధనలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని గుంటూరు నగరపాలక సంస్థ 8వ డివిజన్ కార్పొరేటర్ యిర్రి ధనలక్ష్మి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కార్పొరేటర్ ధనలక్ష్మి, టీచర్, జనసేన నాయకులు యిర్రి సాయి బృందం డివిజన్ లోని క్రిస్టియన్ పేట నందు గల ప్రతి చర్చిని సందర్శించి దైవజనుల ఆశీర్వాదం పొందారు. అనంతరం చర్చిలోని దైవజనులకు నూతన వస్త్రాలు అందజేశారు. తొలుత టీడీపీ డివిజన్ ప్రెసిడెంట్ జస్వంత్, ఎస్.శివారెడ్డి, రాజశేఖర్, గరిగంటి పూర్ణ, కోరబండి సుమంత్, తిరుమలశెట్టి సాయి ప్రవీణ్, భరత్, షేక్ అజీస్, మణి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. క్రైస్తవ చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనలు జరిగాయి. తెలుగు బాప్టి చర్చ్, లూథరన్, ఆర్‌సీఎం, హోసన్నా మందిర్ మొదలగు చర్చిలలో ప్రార్థనలు జరిగాయి. క్రిస్మస్ ట్రీని ఊరేగించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ బందోబస్తును గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం స్వయంగా పర్యవేక్షించారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటపాలెం గ్రామంలో ఆయన దేశానికి అందించిన సుపరిపాలనకు గుర్తుగా 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సుపరిపాలన దినోత్సవం' పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన వీవీఐపీ, వీఐపీ అతిథుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పోలీస్ బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను ఎస్పీ క్షేత్రస్థాయిలో పర్యటించి స్వయంగా పరిశీలించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఏటీవీ రవికుమార్(ఎల్అండ్ఓ), హనుమంతు(ఏఆర్), తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, తెనాలి డీఎస్పీ జనార్దన్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ అలహరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిన కూటమి శ్రేణులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాజీ ప్రధాని, అజాత శత్రువుగా దేశ రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఆయన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గుంటూరు లాడ్జి సెంటర్ నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీఎత్తున తరలివెళ్లారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావులు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అమరావతికి బయలుదేరిన బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. రాజధాని అమరావతిలో అటువంటి మహానేత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రానికి, అమరావతి భవిష్యత్తుకు గర్వకారణమని పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక వ్యక్తి కాదని, దేశానికి 'గుడ్ గవర్నెన్స్' అనే భావనను అందించిన గొప్ప దార్శనిక నాయకుడని అన్నారు.

రేపు విభిన్న ప్రతిభావంతులకు స్పెషల్ గ్రీవెన్స్

విశాలాంధ్ర-పట్టిచెరుకూరు: జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల ప్రకారం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెల 4వ శనివారం కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ హాలు నందు నిర్వహించబడుతుందని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని విభిన్నప్రతి భావంతులు, వయోవృద్ధులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ గ్రీవెన్స్‌కు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు బీజేపీ నేతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : రాజధాని వెంకటపాలెంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి స్మృతివనం విగ్రహ ఆవిష్కరణ సభకు తాడేపల్లి నుంచి గుంటూరు జిల్లా కార్యవర్గసభ్యులు టంకశాల ఈశ్వర్ నాయుడు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లూరు శివ రామకృష్ణ, ఉపాధ్యక్షులు దూపుగుంట్ల వెంకట నాగ సురేష్ కుమార్, గట్ల శివ కొండారెడ్డి తదితరులు బయలుదేరి వెళ్లారు.

నిందితులను రోడ్డుపై నడిపించిన పోలీసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 18వ తేదీన తాడేపల్లి పట్టణం లోని అంజిరెడ్డి కాలనీ సమీపంలో అరటి తోటలో జరిగిన ఆటోడ్రైవర్ వెంకటేశ్వరరావు హత్య కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను తాడేపల్లి పోలీస్ స్టేషన్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు జనాలు చూస్తుండగా రోడ్డుపై బహిరంగంగా నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. నేరాలకు పాల్పడే వారికి చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందనే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో నిందితులను పోలీస్ స్టేషన్ నుంచి నడిరోడ్డుపై నడిపిస్తూ న్యాయస్థానానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొల్లిపర గ్రామ సహకార సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కొల్లిపర గ్రామ సహకార సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంకులో రూ.6 వేల కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, అందులో రూ.4800 కోట్లు నాబార్డ్ ద్వారా అందుతుండగా, మిగిలిన రూ.1500 కోట్లు ప్రజల నుంచి డిపాజిట్ల రూపేనా అందుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రైతులకు న్యాయం చేసిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని అన్నారు. డీసీసీబీ మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ రైతులు విరివిగా సహకార డీసీసీబీ అందిస్తున్న రుణాలను ఉపయోగించుకోవాలని అన్నారు. సభానంతరం పీఏసీఎస్ చైర్మన్ భీమవరపు చెనకోటి రెడ్డి, సభ్యులు భీమవరపు కిషోర్ రెడ్డి, పద్మజాతో డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ రామారావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు భీమవరపు కిషోర్ రెడ్డి, జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పట్టిచెరుకూరు : గుంటూరులోని మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ ప్రేమ, కరుణ, జాలి, క్షమించే గుణంతో పాటుగా సమాధానుడై ఉండాలని సూచించే పండుగ క్రిస్మస్ అని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో పండుగ జరుపుకుంటుంటే కొంతమంది మతోన్మాదులు పలు చోట్ల చర్చిలపై దాడులు, చర్చి ఫాదర్‌లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రార్థనలకు అంతరాయం కలిగించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి రక్షకుడిగా ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ కనీసం దీనిపై స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషే, బుజ్జి, భాగ్యరాజు, రత్తయ్య, కిరణం, ఖలీల్, జానీ, ఇస్మాయిల్, గోల్డ్ జానీ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ అరుంధతి దేవి కన్నుమూత

విశాలాంధ్ర-పట్టిచెరుకూరు: 1930 దశకంలో గాంధీ మహాత్ముని పిలుపుమేరకు ఉన్నవ లక్ష్మీనారాయణ లక్ష్మీబాయమ్మ, వావిలాల గోపాలకృష్ణయ్యతో పాటు స్వరాజ్యంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధురాలు ముప్పాళ్ళ అరుంధతి దేవి గురువారం తెల్లవారుజామున స్థానిక పలకలూరు రోడ్డు సత్య మౌంట్ ఎడ్జ్ అపార్ట్మెంట్స్ స్వగృహములో కన్నుమూశారు. ఈ సందర్భంగా మనుమడు ప్రముఖ హైకోర్టు న్యాయవాది కవివరపు పట్టాభిరాముడు మాట్లాడుతూ విద్యావంతురాలైన అరుంధతి దేవి పెద్దబాలశిక్షతో పాటు రామాయణ భారత భాగవతాలను వల్లే వేసే వారిని చెప్పారు. ఎనిమిది మంది సంతానంతో 15 మంది మనుమళ్లు, 15 మంది మనుమరాళ్లతో అరుంధతి దేవి సంపూర్ణ జీవితం గడిపారని పట్టాభిరాముడు తెలియజేశారు.

మధ్యాహ్న భోజన నిర్వహణపై తహశీల్దార్ సంతృప్తి

విశాలాంధ్ర-తాడేపల్లి : తహశీల్దార్ డి.సీతారామయ్య పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే పదో తరగతి విద్యార్థులు మార్చి 16 నుంచి పరీక్షలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో విద్యా శక్తి, 100 రోజుల సంసిద్ధత కార్యక్రమం గురించి 10వ తరగతి ప్రతి సెక్షన్‌కు వెళ్లి విద్యార్థుల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. చదువుకోడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు బాగా ఏర్పాటు చేశారని అధ్యాపక వర్గాన్ని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ముస్తాబవడానికి అద్దాలు, దువ్వెనలు తాల్కం పౌడర్, నైల్ కట్టర్లు విడివిడిగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఏర్పాటు చేశామని, ఇతర ప్రభుత్వ పథకాలన్నీ పాఠశాలలో సుజావుగానే జరుగుతున్నాయని వివరించారు. అందరి సమిష్టి కృషితో ఎక్కువమంది విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

387 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి : న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఏసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 387వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కె.స్టీవెన్, బూరగ అంకయ్య, బి.సూర్యప్రకాష్ ప్రారంభించారు. దీక్షల్లో కొర్రపాటి ఆదినారాయణ, ముసలా సాంబశివరావు, షేక్ సుభాని, దామవరపు నాగేశ్వరరావు, ఏనుగుల సాంబయ్య కూర్చున్నారు. కార్యక్రమంలో వై.రమాదేవి, ఎం.శారదా, బి.నవనేతమ్మ, వేముల లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ కార్మికులకు క్రిస్టమస్ శుభాకంక్షాలు తెలియచేస్తూ, మరింత పట్టుదలగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని కార్మికులను కోరారు.

అత్తోట గ్రామ సొసైటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అత్తోట గ్రామ సొసైటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ వ్యవస్థలను సరైన మార్గంలో నడిపించే బాధ్యత నాయకులతోపాటు రైతులకు, ప్రజలకు కూడా ఉంటుందన్నారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సరే, సంక్షేమ పథకాల కోసం టీడీపీ ప్రభుత్వం రూ.60 వేల కోట్లను ఖర్చు చేస్తుందన్నారు.
ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎవరు ఎన్ని రకాలుగా పార్టీలు మారినా, తాను మాత్రం పార్టీకి కట్టుబడి పనిచేస్తానని నిలబడ్డ నాయకులు కొటారు ఆంజనేయులు అని అన్నారు. ఒక కార్యకర్తను, నాయకుడిగా అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమక్షంలో పీఏసీఎస్ చైర్మన్‌గా కొటారు ఆంజనేయులు, సభ్యులు వరప్రసాద్, తాడిబోయిన శివ గోపిలతో డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగి సాంబిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నరసయ్య, కొల్లిపర టీడీపీ నాయకులు చిన్న కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తెనాలి : క్రీస్తు పుట్టుక ప్రపంచానికే రక్షణకరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెనాలి పట్టణం, పరిసర ప్రాంతాలు, నియోజకవర్గ గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలను రంగు రంగు విద్యుద్దీపాలతో అలంకరించి ప్రార్థనలు నిర్వహించుకున్నారు. వివిధ గ్రామాల చర్చిల వద్ద నాటికలు, నాటకాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌లు కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకుని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తెనాలి టౌన్ చర్చి నందు విశేష ప్రార్థనలు నిర్వహించి పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో విశేషంగా భక్తులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించుకున్నారు. బుధవారం రాత్రి నుండే భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వివిధ నాటకాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెనాలి చెంచుపేటలోని నిత్య సహాయమాత ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా గురుశ్రీ పాస్టర్ విచారణ కర్తలు స్లీవయ్య బుధవారం రాత్రి క్రీస్తు జన్మదిన ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో గురుశ్రీ పాస్టర్ విన్సెంట్ ఆంథోని, గురుశ్రీ పాస్టర్ విజయకుమార్ ప్రార్థనలలో పాల్గొన్నారు. ఉపదేశములు జోషి పాటల బృందం వారు కన్యస్త్రీలు మరియు దళ సభ్యులు విన్సెంట్ నేపాల్ సంఘం టీచర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా ఐతానగర్‌లో పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

దేశ రాజకీయాల్లో యుగ పురుషుడు వాజ్‌పేయి

ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారి వాజపేయి దేశ రాజకీయాల్లో ఒక యుగ పురుషుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుంటూరు తూర్పు నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జ్, అహల్యా ట్రస్ట్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ అన్నారు. వాజపేయి శత జయంతి సందర్భంగా వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజపేయి విగ్రహావిష్కరణలో భాగంగా గుంటూరు నాజ్ సెంటర్ నుండి వెంకటపాలెం, తుళ్లూరు మండలం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని డాక్టర్ ఉమా శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చేపట్టిన పలు సేవా కార్యక్రమాలలో భాగంగా అల్పాహార విందు చేపట్టారు. డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ వాజపేయి ఆశయాలు, రాజకీయ రంగంలో దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వాజపేయి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డెబిట్ రికవరీ ట్రిబ్యునల్-2, బెంగళూరు ఎదుట,
బి.ఎస్.ఎన్.ఎల్ భవనం, 4వ అంతస్తు, టెలిఫోన్ హౌస్, రాజ్ భవన్ రోడ్, బెంగళూరు 560001.
ఒరిజినల్ అప్లికేషన్ నం.2024/2023
బిట్వీన్: కెనరా బ్యాంక్,
రామనాథపుర బ్రాంచ్. ... దరఖాస్తుదారు (అప్లికెంట్)
మరియు
శ్రీ రజియా బేగం & మరొకరు
...ప్రతివాదులు (డిఫెండెంట్స్)
డెబిట్స్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) నిబంధనలు 1993 యొక్క నియమం 23 (viii) కింద పేపర్ ప్రచురణ ద్వారా ప్రతివాదికి సమన్లు
టు,
డి(2). శ్రీమతి ఆయేషా బేగం
సుమారు 34 సంవత్సరాల వయస్సు, తండ్రి దివంగత మహమ్మద్ ఇబ్రహీం, నివసించునది: హెచ్.నం.16-161, ఫ్లాగ్ ట్రీ దగ్గర, నంబూరు, గుంటూరు జిల్లా-522 508
దరఖాస్తుదారుడు మీపై డెబిట్స్ రికవరీ మరియు దివాలా చట్టం, 1993లోని సెక్షన్ 19 కింద దరఖాస్తును దాఖలు చేశారు, ఎందుకంటే ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాలతో పాటు రూ. 23,04,641/- (రూపాయలు ఇరవై మూడు లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై ఒకటి మాత్రమే) మొత్తాన్ని తిరిగి రాబట్టుటకు ప్రతివాదులకు వ్యతిరేకంగా దరఖాస్తు చేశారు.
కాబట్టి పైన పేర్కొన్న ప్రతివాదులు ఈ నోటీసు ప్రచురణ తేదీ 30 రోజుల్లోగా లేదా 02.01.2026, ఉ.10.30 గంటలకు ఈ ట్రిబ్యునల్ ముందు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా లేదా అధీకృత ఏజెంట్ ద్వారా హాజరై తమ వాదనలను వినిపించాలని ఆదేశించడమైనది. ఇక్కడ పేర్కొన్న రోజున మీరు హాజరు కానట్లయితే, మీరు పరోక్షంలో విచారణ నిర్వహించి నిర్ణయిస్తారని గమనంలోకి తీసుకోగలరు.
ఈ ట్రిబ్యునల్ ముద్రతో నా చేతుల మీదుగా 2025 నవంబర్ 26వ తేదీన నోటీసు ఇవ్వబడింది.
రిజిస్ట్రార్
డెబిట్స్ రికవరీ ట్రిబ్యునల్-II
బెంగళూరు-560001

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

నాగవరంలో ఎమ్మెల్యే భాష్యం పర్యటన

విశాలాంధ్ర- క్రోసూరు: ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ క్రోసూరు మండలం నాగవరం గ్రామంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా పలువురిని పరామర్శించారు. గ్రామంలోని సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా వెంకటేశ్వర్లు నియామకం

విశాలాంధ్ర - కారంపూడి: తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఓగూరి వెంకటేశ్వర్లు (బుజ్జి)ని గురువారం నియమించారు. మాచర్ల శాసనస భ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపులో తన పాత్రను గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ, పల్నాడు జిల్లా తెదేపా అధికార ప్రతినిధిగా నియమించబడటం ఎంతో ఆనం దంగా ఉందని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధి కోసం కర్తవ్య నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకానికి సహకరించిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండపల్లి అమరలింగయ్య, కొండపల్లి చిన్న అప్పారావు, పావులూరి కోటేశ్వరరావు, వంకాయలపాటి బ్రహ్మయ్య, ఓగూరి నరేంద్ర, ఓగూరి రామారావు, యల్లాటి శీను, ఓగూరి రామకృష్ణ, నెల్లూరి సుబ్బయ్య ఓగూరి వెంకటేశ్వర్లు (బుజ్జి)కి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ సహా గ్రామీణ మండలం అంతటా ఉన్న క్రైస్తవ సోదరులు గురు వారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని చోట్ల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. పాస్టర్లు ప్రసంగిస్తూ పండగ నేపథ్యం గురించి వివరించారు. వివిధ ప్రజా హిత కార్యక్రమాలు నిర్వహించారు.

విశాలాంధ్ర- మాచర్ల : పట్టణంలోని పలు క్రైస్తవ దేవాలయాల్లో గురువారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా సంఘాల పాస్టర్లు ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక సందేశాన్ని వినిపిం చారు. అనంతరం పలువురు సంఘ పెద్దలు పాస్టర్లు మాట్లాడుతూ ఏసు క్రీస్తు సూచనలు సర్వ మానవాళికి ఆదర్శమన్నారు. ఏసుక్రీస్తు లోక రక్షకుడన్నారు. పాపులను రక్షించుట కోసమే యేసుక్రీస్తు మానవుడి రూపంలో జన్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండి క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఆయా దేవాలయాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన మందిరాలలో ఏసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన సందేశాన్ని వినిపిస్తూ పాడిన పాటలు పలువురిని అలరించాయి.

విశాలాంధ్ర - రాజుపాలెం: మండలంలోని క్రైస్తవ సోదర సోదరీమణులు అన్ని గ్రామాల్లో ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని లూథ రన్ చర్చిలో పాస్టర్ ఏ.మత్తయ్య క్రైస్తవ సోదరులకు ప్రత్యేక ప్రార్థనలు చేసి లోక రక్షకుడు ఏసుక్రీస్తు శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడని గొప్ప శాంతి దూత అని సోదరులకు వాక్యాన్ని వివరించారు. ప్రేమ,కరుణతో క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర-రెంటచింతల: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకుని గురువారం మండల కేంద్రమైన రెంట చింతల గ్రామ పురవీధు లలో ప్రత్యేకంగా అలంక రించిన తేరుపై నున్న దివ్యబాలయేసు ప్రతిమ తో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. కానుకమాత చర్చి విచారణగురువులు రెవ. ఫాదర్ ఏరువ లూర్దు మర్రెడ్డి ఆధ్వర్యంలో చర్చి సహాయక గురువులు ఫాదర్ ప్రసన్న కుమార్, మరకన్యలు, చర్చి పెద్దలు, పెద్దసంఖ్యలో కథోలికులు పాల్గొన్నారు. గ్రామంలోని ఆరోగ్యనా ధుని, లూర్దు మాత, ఫాతిమామందిరం తదితర పలు మందిరాలు సందర్శిస్తూ, మరియదళ సభ్యులు బాలయేసు భక్తిగీతాలను ఆలపించారు.

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో గురువారం క్రిస్మస్ పండుగ వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో గల చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఒక్కొక్కరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.చర్చిలలో క్రిస్మస్ ట్రీ లను అందంగా అలంకరించారు. మండలంలో రొంపిచర్లలో గల ఎఇఎల్, బైబిల్ ఫెయిత్ లూథరన్, చర్చిలలో ఏసుమహిమ ప్రార్థనా మందిరం, వడ్లమూడివారిపాలెం లోగల ఏసుకృపా ప్రార్థనమందిరంలో, సంతగుడిపాడు గ్రామంలో గల తండ్రి సన్నిధి చర్చలో,నల్లగార్లపాడులో పరిశుద్ధ లూథరన్ చర్చిలలో , మిగిలిన గ్రామాల్లో గల చర్చిలలో ఈ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.నల్లగార్లపాడు గ్రామంలో గల పరిశుద్ధ లూథరన్ చర్చి పాస్టర్ ప్రేమరాజు దంపతులను సంఘం పెద్దలు, సంఘం సభ్యులు ఘనంగా సన్మా నించి వారి చిత్రపటాన్ని బహూకరించారు.అదే విధంగా పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు.అనంతరం ఆయా చర్చిలలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పట్టణంలోని లెనిన్ నగర్ యూత్ ఆధ్వర్యంలో 3రోజులుగా జరుగుతున్న ఓపెన్ కబాడీ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. పలు గ్రామాల నుంచి పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన కబడ్డీ క్రీడాకారులు హెూరాహెూరీగా మ్యాచ్ లలో తలపడి తమ ప్రతిభను చాటారు. గెలిచిన 3 జట్లకు కూటమి నాయకులు బహుమతులు అందజేశారు. పోటీలలో నెకరికంటి శివ యూత్ ప్రథమ స్థానంలో విజేతగా నిలవగా తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు రూ. 25 వేలు నగదు బహుమతి అందించారు. ఎస్ ఎం యూత్ లెనిన్ నగర్ జట్టు ద్వితీయ స్థానంలో విజేతగా నిలవగా డా. పున్నం నాగమల్లిఖార్జునరావు రూ.15 వేల నగదు బహుమతి అందించారు. కారంపూడి డి. మస్తాన్ టీం తృతీయ స్థానంలో విజేతగా నిలిస్తే కొమ్మా మహేష్ రూ.10 నగదు బహుమతి ఇచ్చారు.కార్యక్రమంలో తెదేపా పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీను , నియోజకవర్గ అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, జనసేన మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నెకరికంటి శివ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ?,1వ వార్డ్ ఇంచార్జి దేవుళ్ళ కామేశ్వరరావు పాల్గొని విజేతలకు బహుమతులు, షీల్డ్ లు అందజేశారు. పోటీల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా జి.శ్యామ్, కె. ప్రకాష్, ఎం.రవి, ఎం.ప్రేమ్ సాగర్, బి.రమేష్, వి. సాగర్, బి.సంగీతరావు,జి.ప్రసాదరావులు వ్యవహరించారు.

సీపీఐ శత వసంత వేడుకలు జయప్రదంచేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు జనవరి 18వ తేదీ ఖమ్మంలో నిర్వహించనున్నారని, వీటిని జయప్రదం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు పిలుపు నిచ్చారు. పట్టణంలోని జాగుపాలెం లో సీపీఐ పతాకాన్ని ఆయన ఎగరవేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సీపీఐ 1925 డిసెంబర్ నెల 26న కాన్పూర్లో ఆవిర్భవించిందనీ 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు ఖమ్మంలో నిర్వహించుకోబోతున్నదనీ తెలిపారు. నాటి నుండి నేటి వరకు దేశ సమైక్యత సమగ్రత కోసం సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నదని, దేశ స్వాతంత్రం కోసం నిర్బంధాలను, నిషేధాలను ,అరెస్టులు, జైళ్లు, తుపాకి తూటాలను ఉరికంబాలు లెక్కచేయకుండా పోరాటం చేసిందని గుర్తు చేశారు. రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయ డంలో సీపీఐ అగ్రభాగాన నిలిచిందని వివరిం చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో వీరుల ప్రాణ త్యాగాలు అజరామరమైనవి అని, బ్యాంకుల జాతీయకరణ, కార్మికుల పనిగంటలు, కనీస వేతన చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం,విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిందనీ తెలి పారు. సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల మాట్లాడుతూ విద్యారంగ, నిరుద్యోగ సమస్యలపై దళిత, గిరిజన, మహిళలు మైనారిటీల సమస్యల పరిరక్షణ, వ్యవసాయ రంగా పరిరక్షణ కోసం ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం సమగ్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన మహా ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని తెలిపారు. ఈ సందర్భంగా దేశంలో వాడవాడలా సీపీఐ పతాకాలు ఆవిష్కరించుకొని నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కౌన్సిల్ సభ్యులు సీఆర్ సృజన్,నరసింహ భారతి, శనం యలమంద ,పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవులకు అండగా సీపీఐ

విశాలాంధ్ర-ఈపూరు: ఎర్ర జెండాలు గాలిలో ఎగురుతుండగా, ముప్పాళ్ల గ్రామం నేటి ఉదయం ఒక ప్రత్యేక ఉత్సాహంతో మేల్కొంది. వందేళ్ల సీపీఐ ప్రయాణాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన శత వసంత వేడుకలు గ్రామాన్ని ఎర్ర రంగులతో నింపాయి. రైతులు, కార్మికులు, యువకులు, మహిళలుఅందరూ ఒక్కటై ఈ చారిత్రక సందర్భాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ వీధులన్నీ ఎర్ర జెండాలతో అలంకరించారు. సీపీఐ 'ప్రజల పార్టీ ప్రజల కోసమే' అనే నినాదాలు మారుమోగాయి. వృద్ధ కార్యకర్తల కళ్లలో గర్వం మెరిసింది. యువత ముఖాల్లో భవిష్యత్తుపై నమ్మకం కనిపించింది. రైతుల హక్కులు, కార్మికుల గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సీపీఐ చేసిన త్యాగాలు, స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి ప్రజా సమస్యల వరకు పార్టీ చేసిన సేవలను యువతకు వివరిస్తూ వందేళ్లుగా సీపీఐ సాగించిన పోరాటాల గాథలను నేతలు గుర్తు చేసుకున్నారు. 'వందేళ్లు గడిచినా లక్ష్యం మార లేదు' అనే సందేశం ప్రతి ఒక్కరి హృదయంలో నిలిచిపోయింది. ఈ శతజయంతి వేడుకలు కేవలం ఒక పార్టీ వేడుకగా కాకుండా, ప్రజల పోరాట చరిత్రకు అద్దంపట్టిన మహెూత్స వంగా నిలిచాయి. మండలంలోని ముప్పాళ్ళ గడ్డపై జరిగిన ఈ కార్యక్రమం, సిపిఐ భవిష్యత్ ప్రయాణానికి మరోసారి బలమైన పునాది వేసిందని చెప్పాలి. సీపీఐ పేదల కోసం, భూముల కోసం, భుక్తి విముక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమ స్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ అని సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల రామారావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో గురువారం సీపీఐ శత వసంత ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రభు త్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల వారి సమస్యలను పరిష్కరించేం దుకు సీపీఐ ముందుండి పనిచేస్తుం దని, సామా జిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా ప్రజల పక్షాన సీపీఐ నిరంతరం నిలబడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సూరే అప్పారావు, సూరే బ్రహ్మయ్య, తప్పెట్ల శంకర్, చిలకాబత్తిన సత్యానందం, శీలం పద్మ, సిపిఐ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపేందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ వచ్చారు. ముందుగా వైసిపి కార్యాలయంలో నాయకులతో కొద్దిసేపు ముచ్చటిం చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలను నాయకులు బొల్లాకు వివరించారు. స్వల్ప విషయాలపై కూడా కూటమి ప్రభుత్వ నేతలు. వైసిపి నాయకులను కార్యకర్తలను. ఇబ్బందులు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని బొల్లాకు వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని సహనంతో ముందుకు సాగాలన్నారు. బొల్లాను కలసిన వారిలో వైసీపీ సీనియర్ నేతలు అమ్మిరెడ్డి అంజిరెడ్డి, ఎం రామ తులసి రెడ్డి, కే కృష్ణారెడ్డి, పగడాల వెంకట్రామిరెడ్డి, టి. కొండల రెడ్డి, దండు చెన్నయ్య, కే దేవరాజ్, ఎం ఎస్ ప్రసాద్, జి గోవిందరాజులు, కార్యకర్తలు ఉన్నారు.

టీడీపీ జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీగా జానీ భాష

విశాలాంధ్ర-మాచర్ల : పల్నాడు జిల్లా టిడిపి పార్లమెంటరీ సెక్రటరీగా పట్టణానికి చెందిన 26వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ జానీ బాషాకు అవకాశం దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. తాను 25 సంవత్సరముల నుండి తెలుగుదేశం పార్టీని నమ్ముకొని ఉన్నట్లు తెలిపారు. 2014 నుండి 19 వరకు 24 వ వార్డు కౌన్సిలర్ గా పని చేశానన్నారు. 19 నుండి 2025 సంవత్సరం... నేటి వరకూ మూడుసార్లు బూతు ఇన్చార్జిగా పని చేసినట్లు తెలిపారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన రేషన్ కార్డు తో పాటు తన తల్లి గారి పెన్షన్ ు తీసేసారని, తన ఇంటిని నేలమట్టం చేసి, వైసిపి నాయకులు లక్షలాది రూపాయలు తనకు నష్టం చేకూర్చినట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీకి తాను చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనకు పార్లమెంటు సెక్రటరీగా బాధ్యతలు అప్పజెప్పటం సంతోషకరమ న్నారు. బాధ్యతగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాన న్నారు.

ఘనంగా లగడపాటి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విను కొండ : రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస రావు జన్మదిన సందర్భంగా వినుకొండ తెలుగు యువత అభిమానులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మక్కెన మల్లికార్జున రావు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎల్డిఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, డీసీ చైర్మన్ గంగినేని రాఘవ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి షేక్ జానీ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులునర్రా కిషోర్, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు శ్రీనివాసరావు, నుజెండ్ల మండలం తెలుగు యువత అధ్యక్షులు వంకాయలపాటి కృష్ణ, జిల్లా తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ షేక్ ఫారుక్, పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ ఖాజా, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు అశోక్, జనసేన యూత్ నాయకులు వంశీ, తెలుగు యువత గోల్కొండ జానీ భాష, మస్తాన్, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

జనాలపైకి దూసుకెళ్లిన ఆటో

ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - వినుకొండ : క్రిస్మస్ పండుగ రోజు వినుకొండ పట్టణంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆగి ఉన్న ద్విచక్ర వాహనాలను వెనుక వైపు నుండి వచ్చిన టాటా ఏస్ ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో గుంజరి శ్రీహరి(14) తీవ్ర గాయాలతో మరణించగా, అతని సోదరుడు శ్రీకాంత్ కాలికి తీవ్ర గాయం అయింది. ప్రమాదంలో శ్రీకాంత్ బాబాయ్ దేరంగుల అంకమ్మరావు, రేణుకలు గాయపడ్డారు. శ్రీహరి మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరీకి తరలించగా, గాయపడిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం జరుగుతుంది. మృతుడు శ్రీహరి, అతని సోదరుడు శ్రీకాంత్, బాబాయ్ పిన్నిలు తెనాలి నుండి రైలు మార్గంలో వినుకొండకు చేరుకొని స్టేషన్లో ఉన్న తమ ద్విచక్ర వాహనాలపై బయలుదేరి తమ స్వగ్రామమైన ప్రకాశం జిల్లా మారెళ్ళ వెళ్లేందుకు పయ నమయ్యారు. పట్టణంలోని చెక్ పోస్ట్ సెంటర్కు రాగానే టిఫిన్ చేసి వెళ్లేం దుకు తమ ద్విచక్ర వాహనాలను ఆపగా ఆ సమయంలోనే వెనుక వైపు నుంచి వస్తున్న టాటా ఏస్ ఆటో వేగంగా వచ్చి వీరు వాహనాలను ఢీకొన డంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఘటనకు కారణమైన ఆటో డ్రైవర్ నూజెండ్ల మండలం అప్పాపురం గ్రామానికి చెందిన అంక మ్మరావుగా గుర్తించారు. ఆటో డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకు న్నట్లు తెలిసింది. ఘటనపై వినుకొండ పట్టణ ఎస్ఐ బాలకృష్ణ సంఘటన స్థలాన్ని సందర్శించి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలకృష్ణ వెల్లడించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- దుర్గి: మండల పరిధిలోని ధర్మవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ తయారు చేయించారు. యూత్ క్యాలెండర్లను తీసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు (మాచర్ల)పిన్నెలి రామకృష్ణారెడ్డి కార్యాలయానికి గురువారం వెళ్ళారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ధర్మపత్ని రమాదేవి యూత్,పార్టీ శ్రేణులు సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు, మద్దికర శ్రీనివాసరెడ్డి, పల్లె పెద్దబాయి తదితరులు పాల్గొన్నారు.

పాపులను రక్షించుటకే క్రీస్తుజననం: ఫాదర్

విశాలాంధ్ర- రెంటచింతల: ప్రపంచ మానవాళిని తరతరాలుగా వెంటాడుతున్న పాపములనుంచి రక్షించుటకు యహెూవా దేవుడు ఎన్నుకున్న ఎకైక సాధనం క్రీస్తుజననమని కె. ఫాదర్ చాట్ల మరియ దాసు అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం అర్ధరాత్రి స్థానిక పురాతనమైన కానుకమాత చర్చి ఆవరణలో విచారణ గురువులు రెవ. ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డితో కలిసి నిర్వహించిన పవిత్ర సమిష్టి దివ్యపూజాబలిలో భక్తులను ఉద్దేశించి ఫాదర్ మరియదాసు మాట్లాడారు. భూలోకంలోని పాపులను రక్షించటకై లోకరక్షకుడైన చిన్నారి బాలయేసు కన్య మరియమ్మకు బెత్లహేము పట్టణంలోని ఓ పశువులపాకలో జన్మించారన్నారు. చర్చి సహాయక గురువులు పాదర్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో గాయకుల బృందం భక్తిగీతాలు ఆలపించారు. మండలంలోని వివిధ గ్రామాలలో నున్న చర్చిలు, ప్రార్థనా మందిరాలలో పాస్టర్లు బక్రిస్మస్ ప్రత్యేకతను వివరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు, వినుకొండ నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఆ పార్టీ పీఏసీ సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా..

వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్‌లోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నందు క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదర, సోదరిమణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు, బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా హాజరై, చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమనులందరికీ క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, క్రైస్తవ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న మక్కెన...

వినుకొండ నియోజకవర్గం లోని కోటప్పనగర్ నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలో జరిగిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని క్రైస్తవసోదరులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపిన జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలం లోని బోయపాలెం గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ 101వ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు తులాబందుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలలో టీడీపీ మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బందెల శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు పోపూరి సుబ్బారావు, బీజేవైఎం మండల అధ్యక్షులు మల్లా కోటేశ్వరరావు, నేలటూరి ఏసురత్నం, మహిళా మోర్చా నక్క వెంకట దుర్గసుజాత, వరలక్ష్మి, షేక్ హసీనా, షేక్ బాజిబి, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్

విశాలాంధ్ర-దుర్గి: మండలంలోని అన్ని చర్చిల్లో గురువారం క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. విశ్వాసులు కుటుంబ సమేతంగా చర్చిలకు తరలివెళ్ళారు. ఈసందర్భంగా ముటుకూరు లూథరన్ చర్చి దైవ సేవకులు కటికల యేసుదానం వాక్యోపదేశం చేస్తూ ప్రపంచ మానవాళికి శాంతి, స్వేచ్ఛ, ప్రేమ, దయ మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు సదా అచరణీయం అని, క్రీస్తు జననం గురించి తెటలియజేశారు.క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రిస్టమస్ పురస్కరించుకుని పలు చర్చిల సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించారు. రంగులతో, విద్యుత్ దీపాలతో చర్చిలను అలంకరించారు.

జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలిగా ముంతాజ్

విశాలాంధ్ర - పెదకూరపాడు: నియోజకవర్గ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహిళా నాయకురాలు షేక్ ముంతాజ్‌కు జిల్లా టిడిపి ఉపాధ్యక్షురా లుగా అవకాశం లభించింది. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచనలతో ఈ అవకాశం లభించిందని ముంతాజ్ అన్నారు. మహిళా నాయకురాలు అయి ఉండికార్యకర్తల కోసం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి ముంతాజ్ అని పలువురు నాయకులు కొనియాడారు. మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి నేనున్నా అంటూ ధైర్యం చెప్పి పార్టీ క్యాడర్ను ముందుకు నడిపిన వ్యక్తి ముంతాజ్ అనే నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు అన్నారు.

ప్రకృతి సాగులో శేషారావు ఆదర్శం

విశాలాంధ్ర - పెదకూరపాడు: ప్రకృతి వ్యవ సాయంలో సాగు చేస్తున్న రాష్ట్ర అభ్యుదయ ప్రకృతి రైతు పుష్కర గ్రహీత దర్శి శేషారావును ఘనంగా సన్మానించారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అభ్యుదయ ప్రకృతి రైతు దర్శి శేషారావును ప్రకృతి యోగా సంజీవని ఆరోగ్య ఆలయం ట్రస్టులో సత్కరించారు. ప్రకృతి యోగ సంజీవని ఆరోగ్యాలయం ట్రస్ట్ చైర్మన్ కృష్ణవేణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని చేసే వారందరూ శేషారావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటికి సరిపడా కూరగాయలను పండించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు ఎస్ఎస్ మూర్తి, సాంబయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గప్‌చుప్‌గా సామాజిక తనిఖీ గ్రామసభ

విశాలాంధ్ర-పెదకూరపాడు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25లో సుమారు 11 కోట్ల విలువైన పనులు చేపట్టారు. 1450 వరకు ఐడీల్లో పనులు చేసి పది కూలీలకు వేతనాల ద్వారా రూ. 8.35 కోట్లు చెల్లించారు. సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీ పథకంలో పారదర్శకత పెంపొందించవలసింది పోయి పనికి అధికారులతో లాలూచీపడి మొక్కుబడిగా సాగిందని స్థానిక ప్రజలు తెలిపారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎవరికి తెలియకుండానే విచ్చేసిన పీడీతో కలుపుకొని మామ" అనిపించారు. సరైన పర్యవేక్షణ కొరవడి లోపాలను గుర్తించడంలో సామాజిక తనిఖీ సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, ప్రజలన్నారు. అరా కొరగా తనిఖీలు నిర్వహించి కొద్దిపాటి లోపాలనే చూపించి సరి చేశారు. గుట్టు చప్పుడు కాకుండా సాయంకాలం నుంచి రాత్రి వరకు సామాజిక తనకి అభివృద్ధి కార్యాలయం వద్ద నిర్వహించారు. గ్రామంలో డప్పు కొట్టించాలి సామాజిక తనిఖీ గురించి కలపాల్సి ఉండగా అలాంటివి మచ్చుకైనా కనబడకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు తనిఖీ అధికారులు ఏపీవోలు కుమ్మక్కై మొక్కుబడి తంతుగా సాగించారు.

అరబ్బీ బాలికల పాఠశాలకు బియ్యం అందజేత

విశాలాంధ్ర - దాచేపల్లి : గామాలపాడు సర్పంచి జంగా సురేష్ దాచేపల్లిలోని అరబ్బీ బాలికల పాఠశాలలో చదువు తున్న విద్యార్థుల కోసం గురువారం 25 కేజీల 20 బియ్యం బస్తాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులు మౌలానా యూనుస్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ముస్తఫా (అన్నదమ్ములు) కు అందజేశారు. 17 సంవత్సరాల నుంచి ఈ పాఠశాలను నిర్వాహకులు ప్రజా సహకారంతో నడుపుతున్నారు. ఇక్కడ తాజాగా 180 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మౌలానా ఫారూఖ్, జామియా మసీదు ఇమాం ముఫ్తీ రఫీ, కౌన్సిలరు షేక్ షరీఫ్, మత పెద్దలు అబ్దుల్ ఖాదర్, సయ్యద్ రసూల్, షేక్ షమ్మీ, అజీజ్, అంజుమన్ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేద వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-దుర్గి: శ్రీసత్యసాయి మందిరంలో గురువారం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో జాతీయ నారాయణ సేవా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. దాతలు పలుచూరి పెద్ద నాగేశ్వరరావు (దుర్గి),నల్లపాటి పేరయ్య (మాచర్ల),ఓర్సు శంకర్రావు(మాచర్ల), గాదంశెట్టి ప్రవీణ్ స్వర్ణలత కుమార్తె లక్ష్మీ (మాచర్ల) నారాయణ సేవ కార్యక్రమానికి ముందుకొచ్చారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు, శంకరరావు, పేరయ్యలు 120 మంది వృద్ధులకు అన్నదానం చేయగా ప్రవీణ్ కుమార్తె లక్ష్మీ పుట్టినరోజు పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ సేవ పథక నిర్వాహకులు పలుచూరి వెంకట సుబ్బారావు,పలుచూరి పెద్ద నాగేశ్వరరావు,చిన నాగేశ్వరరావు, కృష్ణ, రామారావు,పలుచూరి వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారి కరుణ,కటాక్షం పొందారు.

జంగా కృష్ణమూర్తి పరామర్శ

విశాలాంధ్ర - దాచేపల్లి : దాచేపల్లిలో షేక్ చిన్న సుభానీ, నారాయణపురంలో కోలా త్యాగిరెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. దాంతో టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి గురువారం వారిద్దరి ఇళ్ళకు వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు. చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు కూటమి నాయకులు ఉన్నారు.